క్లుప్తంగా

ప్రజా నాయకుడు వైఎస్ జగన్



పెనమలూరు: ప్రజల కష్ట సుఖాలు తెలిసిన నాయకుడు సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని కానూరు మాజీ సర్పంచ్ దేవభక్తుని సుబ్బారావు అన్నారు. ఆయన శనివారం కానూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సుబ్బారావు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో జగన్ ప్రజలకు ఇచ్చి హామీలు అమలు చేశారన్నారు. ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజా నాయకుడయ్యాడని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జీవించాలన్నా జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెలిశిల బాలాజీ, నాయకులు నల్లూరి శాంతిరాజు, చెరుకునీడు శివాజీ, జనార్దన్, పవన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొయ్యగూరపాడులో పశు వైద్యశిబిరం

ఉంగుటూరు: కొయ్యగూరపాడు గ్రామంలో ఎన్టీఆర్ పశువైద్య కళాశాల, పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా శనివారం ఉచిత పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఎండాకాలంలో పశువులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. అనంతరం శిబిరంలో 52 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధులకు, 18 సాధారణ చికిత్స, 35 గేదెలు, 150 గొర్రెలకు నట్టల నివారణకు మందులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్లు ఎస్.లక్ష్మీరాణి, సీహెచ్.మల్లికార్జునరావు, కళాశాల బోధనా సిబ్బంది సి.పవన్‌కుమార్, చంద్రప్రసాద్, జి.కమలాకర్, ఉంగుటూరు పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు స్వర్ణలత, మల్లిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సంఘ ఉపాధ్యక్షుడిగా నాగరాజు



పెనమలూరు: కృష్ణా జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షుడిగా పోనమాల నాగరాజును నియమించారు. రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మోర్ల మహీధర్, కృష్ణా జిల్లా అధ్యక్షుడు వల్లభనేని మణికంఠ శనివారం తెలిపారు. నాయకులు ముచ్చు నాగేంద్ర, ఆకునూరు సుబ్బారావు, కోసూరి నరేష్ పాల్గొన్నారు.

నేడు తెన్నేరు, నెప్పల్లిలో ఇంటింటి ప్రచారం

కంకిపాడు: మండలంలోని తెన్నేరు, నెప్పల్లి గ్రామాల్లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటలకు తెన్నేరు గ్రామంలో, సాయంత్రం 5 గంటలకు నెప్పల్లిలో ఇంటింటి ప్రచారం సాగుతుందన్నారు. మంత్రి జోగి రమేష్ పాల్గొంటారన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నున్నలో ఫ్లాగ్ మార్చ్



నున్న(విజయవాడరూరల్): ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని పోలీసు బలగాలు ప్రజలకు సూచించారు. నున్న గ్రామంలో కేంద్ర పోలీసు బలగాలతో శనివారం రాత్రి నున్న రూరల్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అసాంఘిక శక్తులకు భయపడవద్దని, నిర్భయంగా ఓటు వేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. నున్న రూరల్ సీఐ ఎస్.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నున్న గ్రామంలో ప్రధాన వీధుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

టీడీపీ ప్రచారంలో తెలుగు తమ్ముళ్ల తోపులాట

హనుమాన్‌జంక్షన్‌రూరల్: బాపులపాడు మండలం తిప్పనగుంటలో శనివారం రాత్రి టీడీపీ నిర్వహించిన ఎన్నికల ప్రచారం రసాభాసగా మారింది. టీడీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు తమ్ముడు సతీష్ గ్రామంలో ప్రచారానికి రావటంతో ఆ పార్టీలో వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి. ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తరుణంలో యార్లగడ్డ సతీష్ సమక్షంలో తెలుగు తమ్ముడు తోపులాటకు దిగారు. దీంతో పరిస్థితి గందరగోళంగా మారటంతో ప్రచారం నిలిచిపోయింది.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి 23న కౌన్సెలింగ్

గన్నవరంరూరల్: మండలంలోని వీరపనేని గూడెం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల 5వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని ప్రిన్సిపాల్ వై.యశోద లక్ష్మి శనివారం తెలిపారు. ఫోన్ ద్వారా సమాచారం అందుకున్న బాలికలు ఉదయం 9 గంటల సమయంలోపు పాఠశాలకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, మెరిట్ లిస్ట్ ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహిస్తామని చెప్పారు.

సంక్షేమ ప్రభుత్వానికి మళ్లీ బాసటగా నిలవాలి

- మంత్రి జోగి రమేష్ పిలుపు
- దొంగలు కుమ్మక్కై వస్తున్నారు.. తరిమికొట్టండి



ఉప్పలూరు సిద్ధం సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్

కంకిపాడు: సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు బాసటగా నిలిచి, మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ పెనమలూరు అభ్యర్థి జోగి రమేష్ పిలుపునిచ్చారు. మండలంలోని ఉప్పలూరు గ్రామంలో జగనన్న కోసం మేమంతా సిద్ధం సమావేశం శనివారం నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశానికి మంత్రి జోగి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. దొంగలు కుమ్మక్కై, మోసపూరిత వాగ్దానాలతో ప్రజల్లోకి వస్తున్నారని, దుర్మార్గులను తరిమికొట్టి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. 58 నెలల పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపాలన గడప వద్దకే అందించారన్నారు. అన్ని విధాలా సంక్షేమ ఫలాలను లబ్ధిదారులు పొందారని చెప్పారు. జనం గుండెల్లో వైఎస్ జగన్ సుస్థిరస్థానం పొందారన్నారు. దేశంలో ఉన్న అన్ని సర్వే సంస్థలు సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీదే విజయమని తేల్చేశాయన్నారు. వైఎస్సార్ సీపీ గెలుపును ఆపే దమ్ము ఎవరికీ లేదన్నారు. ఒక్క జగన్‌ను అడ్డుకునేందుకు దుర్మార్గులు, దోపిడీదారులు కుమ్మక్కై కూటమిగా ఏర్పడ్డారన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజల్లోకి వస్తున్నారని ఎద్దేవా చేశారు. పెనమలూరు సీటు ఇస్తానని పార్థసారథిని, రెండు సార్లు ఎంపీగా గెలిచి, మూడో సారి ఓటమిపాలైన కొనకళ్ల నారాయణను మోసం చేసిన ఘనుడు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. గ్రామంలో శ్మశానవాటిక, డ్రెయినేజీ సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సురక్షిత తాగునీటి సరఫరాకు వాటర్ ప్లాంటు ఏర్పాటుచేయాలని కోరారన్నారు. ప్లాంటు ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానని వైస్ ఎంపీపీ కలపాల ప్రకాష్ ముందుకు రావటంతో ప్రకాష్‌ను మంత్రి జోగి, స్థానిక నేతలు అభినందించారు.

24న నామినేషన్ పండుగ..

ఈనెల 24వ తేదీన ప్రజాభిమానంతో, వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా తాను నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు మంత్రి జోగి రమేష్ ప్రకటించారు. నామినేషన్ పండుగకు నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి ప్రతి ఇంటి నుంచి తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. పోరంకి సెంటరు నుంచి పెనమలూరు తహసీల్దార్ కార్యాలయం వరకూ సాగే ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఉపసర్పంచ్ బందెల సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, సర్పంచ్ లాం సోనియా, ఎంపీటీసీ లాం పార్వతి, ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి, సొసైటీ చైర్మన్ మాగంటి శ్రీనివాసరావు, టిడ్కో డైరెక్టర్ పి.రాఘవరావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ రామినేని రమాదేవి, మాజీ సర్పంచ్ దేవరపల్లి లలితకుమారి, ఎంపీటీసీ కోనా కిషోర్, సర్పంచ్‌లు సీహెచ్ ఆదర్శ కుమార్, మేరుగు చంద్రశేఖర్, జుజ్జవరపు ఎలీషా, బాయిరెడ్డి నాగరాజు, మైనార్టీ సెల్ నేత షేక్ చిన్నా, నాయకులు తంబాబత్తుల ఓంకారం, వీరంకి నరేష్, కలపాల వజ్రాలు, వెంగల నాగయ్య, లాం సురేష్, నెరుసు నాని, ఎస్.శ్రీమన్నారాయణ, రాజ మహేంద్రవరపు హరికృష్ణ, గోపయ్య, లాం వేణు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి

ఉయ్యూరు: విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని రాష్ట్ర మంత్రి జోగి రమేష్ పిలుపునిచ్చారు. ఉయ్యూరు పట్టణంలో మంత్రి జోగి రమేష్ శనివారం రాత్రి పర్యటించారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు, జనసేన నాయకుడు దాసు శ్రీనివాసరావు, టీడీపీ నేత ఖదీర్‌లు పార్టీలో చేరారు. మంత్రి జోగి రమేష్ వీరికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి జోగి మాట్లాడుతూ సమష్టిగా సమన్వయంతో పనిచేయాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి కుదేలు కావాలన్నారు. వార్ వన్‌సైడ్ అయ్యిందని, కూటమి కుట్రలను తిప్పికొట్టాలని చెప్పారు. ఎల్లో మీడియా సృష్టిస్తున్న అభూత కల్పనలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. వైఎస్సార్ సీపీకి అఖండ విజయాన్ని అందించటం కోసం సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఆబుకలాం, మైనార్టీ నేత అబ్దుల్ రహీమ్, సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



జనసేన నేత దాసు శ్రీనివాసరావును పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి జోగి రమేష్

సీఎం జగన్‌తోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యం

వైఎస్సార్ సీపీ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు



పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు

హనుమాన్‌జంక్షన్‌రూరల్: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎం చేయటం వల్ల రాష్ట్రానికి మరింత మేలు జరుగుతుందని వైఎస్సార్ సీపీ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు అన్నారు. స్థానిక విజయవాడరోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గతంలో ఏన్నాడు లేని విధంగా విద్య, వైద్య రంగాల్లో సీఎం వైఎస్ జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని చంద్రశేఖరరావు తెలిపారు. పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ బడుల్లో నాడు-నేడు ద్వారా మౌలిక సదుపాయాలను కల్పించటం, అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, గోరుముద్ద, ఇంగ్లిష్ మీడియం, ద్విభాష పాఠ్య పుస్తకాలు వంటివి అందించటం సీఎం చిత్తశుద్ధికి నిదర్శమని కొనియాడారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పరిపాలనను మరిపించే విధంగా సీఎం వైఎస్ జగన్ పాలన సాగించారని చెప్పారు. ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా డాక్టర్ వంశీమోహన్‌ను గెలిపించాలని కోరారు. ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్, పార్టీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, జేసీఎస్ మండల కన్వీనర్ ఆవిర్నేని శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, సర్పంచ్ సరిపల్లి కమలాభాయి, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నామినేషన్ల పర్వం

గన్నవరం: గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల్లో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ తొలి విడత నామినేషన్‌ను శనివారం దాఖలు చేశారు. నామినేషన్ సమర్పించేందుకు ఎటువంటి ఆర్భాటం లేకుండా కుటుంబ సభ్యులతో కలిసి ఆయన తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఒక సెట్ నామినేషన్ పత్రాలను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జేసీ గీతాంజలిశర్మకు వంశీమోహన్ అందజేశారు. ఆయన సతీమణి పంకజశ్రీ మరో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. వీరిని ప్రతిపాదిస్తూ ఎంపీపీ అనగాని రవి, ఏఎంసీ చైర్‌పర్సన్ తోట కరుణ సంతకాలు చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర వైద్య విభాగం మాజీ అధ్యక్షుడు డాక్టర్ గోసుల శివభరత్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, పార్టీ ఎన్నికల సమన్వయకర్త రామిశెట్టి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు నీలం ప్రవీణ్‌కుమార్, పట్టణ కమిటీకి చెందిన తిరివీధి రంగారావు, తిప్పనగుంట పీఏసీఎస్ అధ్యక్షుడు మూల్పూరు ప్రభుకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 25వ తేదీన వంశీమోహన్ భారీ ర్యాలీతో వచ్చి మరో విడత నామినేషన్ వేయనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.



పెనమలూరులో నామినేషన్ వేస్తున్న పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి చక్కా ఏడుకొండలు

మొత్తం నాలుగు నామినేషన్లు

గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి శనివారం మొత్తం నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. వైఎస్సార్ సీపీ నుంచి రెండు, బీఎస్పీ అభ్యర్థిగా సింహాద్రి రాఘవేంద్రరావు, స్వతంత్ర అభ్యర్థిగా బల్లాని హరీష్ నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

పెనమలూరులో ఒక నామినేషన్ దాఖలు

పెనమలూరు: పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి చక్కా ఏడుకొండలు శనివారం నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి డి.రాజుకు అందజేశారు.

మూకుమ్మడిగా వలంటీర్ల రాజీనామా



మంత్రి జోగి రమేష్‌కు మద్దతు తెలుపుతున్న చోడవరం వలంటీర్లు



రాజీనామా పత్రాలను అందజేస్తున్న తరిగొప్పల వలంటీర్లు

కంకిపాడు: మండలంలోని వివిధ గ్రామాల్లో ఇప్పటి వరకూ 118 మంది వలంటీర్లు తమ విధులకు రాజీనామా చేసినట్లు మండల పరిషత్ పరిపాలనాధికారి ఉదయభాస్కర్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గ్రామాల వారీగా అందిన రాజీనామా ప్రతులను ఉన్నతాధికారులకు నివేదించామని వివరించారు.

చోడవరంలో రాజీనామా

పెనమలూరు: చోడవరం గ్రామంలో వలంటీర్లు శనివారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. గ్రామంలో పది మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను పెనమలూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కుమార్‌బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్‌లు తమపై దుష్ప్రచారం చేసి మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి నేతలు ఈ రాష్ట్రంలో ఉండటం దురదృష్టకరమన్నారు. రాజీనామా చేసిన వలంటీర్లు గంగూరులో మంత్రి జోగి రమేష్‌ను ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ ఎన్నికల్లో న్యాయమే గెలవాలని, తాము వైఎస్సార్ సీపీకి మద్దతుగా ఉండి జగనన్న గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాంబశివరావు, పంచాయతీ వార్డు సభ్యులు గోనె శైలజ, లింగాల సాంబశివరావు, నాయకులు మండూరు కోటేశ్వరరావు, మానికొండ సూర్యతేజ, సింహాద్రి నాగబాబు, కాటూరి కోటేశ్వరరావు, రవికిరణ్, నాగఫణీంద్ర, చోడవరపు నాగరాజు, లక్ష్మీనారాయణ, సాయికుమార్, సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు.

వణుకూరులో 35 మంది రాజీనామా

పెనమలూరు: వణుకూరు గ్రామంలో వలంటీర్లు ఉద్యోగాలకు శనివారం రాజీనామా చేశారు. గ్రామంలో 38 మంది వలంటీర్లకు గాను 35 మంది రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను ఎంపీడీవో కుమార్‌బాబుకు పంపారు. రాజీనామా పత్రాలను ఆమోదించానని ఎంపీడీవో తెలిపారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ తమ పట్ల అవలంభించిన తీరు దారుణమని ఖండించారు. తాము జగనన్నకు అండగా నిలుస్తామన్నారు.

తరిగొప్పులలో 9 మంది..

ఉంగుటూరు: తరిగొప్పల గ్రామంలో 9 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలు పంచాయతీ కార్యాలయ కార్యదర్శి ఎం.సరోజినికి శనివారం అందజేశారు. ప్రతిపక్ష నాయకులు తమపై చేస్తున్న అసత్య ప్రచారాలకు మనస్తాపంతో రాజీనామా చేశామన్నారు.

అక్కచెల్లెమ్మలకు అండగా జగనన్న

పెనమలూరు: అక్కచెల్లెమ్మలకు అండగా జగనన్న ఉన్నారని, ఈ ఎన్నికల్లో మరోసారి జగనన్నను గెలిపిస్తే అండగా ఉంటారని జోగి రాజీవ్ చెప్పారు. యనమలకుదురులో 21వ డివిజన్‌లో శనివారం మంత్రి జోగి తనయుడు రాజీవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఉన్నత కులాలకు చెందిన పేద మహిళలకు ఆర్థికంగా సాయం అందించారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ప్రజలు రెండు ఓట్లు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు సింహాద్రి చంద్రశేఖరరావు, జోగి రమేష్‌లను గెలిపించాలని కోరారు. నేతలు ఈడే చాముండేశ్వరి, కోసూరి నరేష్‌కుమార్, లంకా కోటేశ్వరరావు, షేక్.సలీం, అష్రఫ్, కరీం, గుమ్మడి నాగరాజు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి బాసటగా నిలవాలి

కంకిపాడు: అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న వైఎస్సార్ సీపీకి బాసటగా నిలవాలని రాష్ట్ర మంత్రి జోగి రమేష్ తనయులు జోగి రాజీవ్, జోగి రోహిత్ కోరారు. మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో సిద్ధం సమావేశం శనివారం రాత్రి నిర్వహించారు. సమావేశంలో రాజీవ్, రోహిత్ మాట్లాడుతూ.. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు చేయలేని అభివృద్ధి, అందించలేని సంక్షేమ పాలనను కేవలం 58 నెలల కాలంలో సీఎం జగనన్న అందించారన్నారు. అన్ని వర్గాలూ ఎంతో సంతోషంగా ఉన్నాయన్నారు. ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు.



యనమలకుదురులో ప్రచారం చేస్తున్న జోగి రాజీవ్

సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బాకీ బాబు, ఎంపీటీసీ బేతపూడి సురేష్, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నందిపాటి బిందుమాధవి, స్థానిక నాయకులు బీహెచ్ నాగిరెడ్డి, బీహెచ్ రాజగోపాల్‌రెడ్డి, బీహెచ్ రమేష్‌రెడ్డి, వల్లే రాజు, గిరిరెడ్డి, జి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు గ్రామంలో మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తేనే గ్రామాల్లో ప్రగతి, సంక్షేమం సాధ్యమని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువత, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వంశీమోహన్



మీడియాతో మాట్లాడుతున్న వంశీమోహన్, పక్కన భరత్‌రెడ్డి, నాయకులు


గన్నవరం: నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మరోసారి ఎన్నికల బారిలో దిగుతున్నట్లుగా వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం తొలి విడత నామినేషన్ దాఖలు చేసిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మెట్ట ప్రాంత రైతుల సాగునీటి అవసరాలను తీర్చేందుకు బ్రహ్మయ్య లింగయ్య చెరువును రిజర్వాయర్‌గా అనుమతులు, నిధులు తీసుకువచ్చి 90 శాతం పనులను తాను పూర్తి చేశానన్నారు. ఈ రిజర్వాయర్‌పై వీరపనేనిగూడెం గ్రామస్తుడు కోర్టుకు వెళ్లడం కారణంగానే పనులు నిలిచిపోయాయన్నారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన వారికి ఆ చెరువు, రిజర్వాయర్ గురించి తెలియకుండానే ఏదో చేస్తామని ప్రగల్భాలు పలుకుతుండడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటికే 26 వేల పేద కుటుంబాలకు నివేశన స్థలాలను పంపిణీ చేశామన్నారు. గన్నవరం, బాపులపాడు మండలాలకు సంబంధించి మరో 12,600 పట్టాలను అధికారులు పంపిణీకి సిద్ధం చేసినప్పటికీ ఎన్నికల కోడ్ కారణంగానే నిలిచిపోయిందన్నారు. ఎన్నికల తర్వాత ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పారు. ఎన్నికల్లో పార్టీ సీనియర్ నేత డాక్టర్ దుట్టా రామచంద్రరావు నాయకత్వంలో పని చేయనున్నట్లు వంశీమోహన్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ బలంగా ఉందని, వంశీ విజయానికి డాక్టర్ దుట్టా కుటుంబం నూరు శాతం పని చేస్తుందని ఆయన అల్లుడు డాక్టర్ గోసుల శివభరత్‌రెడ్డి స్పష్టం చేశారు. గన్నవరంలో వైఎస్సార్ సీపీని గెలిపించి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు.

ఏకమైన వంశీ, దుట్టా వర్గాలు

గతంలో చిన్నపాటి అభిప్రాయ భేదాలు కారణంగా దూరమైన వంశీమోహన్, డాక్టర్ దుట్టా రామచంద్రరావు కుటుంబం ఏకమయ్యాయి. ఇటీవల కేసరపల్లిలో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వంశీమోహన్, డాక్టర్ దుట్టా కుటుంబం పార్టీ కోసం కలిసి పనిచేసేందుకు ముందుకువచ్చారు. దీనిలో భాగంగా వంశీమోహన్ నామినేషన్‌కు డాక్టర్ దుట్టా అల్లుడు శివభరత్‌రెడ్డి హాజరుకావడంతో పాటు ప్రచారంలో పాల్గొన్నారు. రానున్న రోజుల్లో వంశీమోహన్‌కు మద్దతుగా డాక్టర్ దుట్టా కుటుంబం ప్రచారం చేయనున్నట్లు శివభరత్‌రెడ్డి తెలిపారు.

బ్రహ్మరథం పట్టిన ప్రజలు

గన్నవరం: నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దారిపొడువునా వంశీమోహన్‌పై పూలు జల్లుతూ, హారతులు పడుతూ జననీరాజనాలు పలికారు. తొలుత మదర్ థెరిస్సా కాలనీలోని శ్రీపెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం తర్వాత ఆయన ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం వంశీమోహన్ ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మధ్యాహ్నం వరకు స్థానిక వెంకటాద్రినగర్, బుద్దవరం రోడ్డు, గౌడపేట, యాదవులబజార్, కొత్తపేట, చెంచులకాలనీలో ప్రచారం కొనసాగింది. వాడవాడలా వంశీమోహన్‌కు ప్రజలు ఘనస్వాగతం పలుకుతూ తమ మద్దతును తెలియజేశారు. మహిళలు ఆయనకు హారతులు పడుతూ అభిమానాన్ని చాటుకున్నారు. సాయంత్రం కొత్తపేట, ఇస్లాంపేట, గాజులపేట, రాయ్‌నగర్, రామ్‌నగర్, చింతలపేట, కరెంట్ ఆఫీస్ రోడ్డులో ప్రచారం జరిగింది. దారిపొడువునా ఆయనపై పూల వర్షం కురిపించడంతో పాటు బాణసంచా కాల్చి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.



వంశీమోహన్‌కు హారతి పడుతున్న మహిళలు

విద్య, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

ఈ సందర్భంగా వంశీమోహన్ మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమ పాలన కొనసాగింపు కోసం అందరూ వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. గత టీడీపీ ప్రభుత్వం జన్మభూమి కమిటీలు పేరుతో అర్హులకు అన్యాయం చేసిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలు ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను గడప వద్దకే తీసుకువచ్చిందన్నారు. విద్య, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి పేదలకు మెరుగైన సేవలందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇంతగా మేలు చేసిన వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వంటి సీఎం ఎవరూ లేరన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర వైద్య విభాగం మాజీ అధ్యక్షుడు డాక్టర్ గోసుల శివభరత్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, ఎంపీపీ అనగాని రవి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కాసరనేని గోపాలరావు, జెడ్పీటీసీలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి, కాకర్ల మూడి సువర్ణరాజు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. గౌసాని, క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోలిమెట్ల జయరాజు, పార్టీ మండల అధ్యక్షుడు నీలం ప్రవీణ్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ కైలే శివకుమార్, పార్టీ నేతలు మేచినేని బాబు, పడమట సురేష్ తదితరులు పాల్గొన్నారు.